ఘనంగా పర్యావరణ దినోత్సవం

- గ్రామాల్లో మొక్కలు నాటిన అధికారులు, నాయకులు
- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీలు



ముధోల్‌లో..

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో బుధవారం కేంద్రీయ హరితనిధి వన నర్సరీలో అటవీశాఖ అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎఫ్‌ఎస్‌ఓ అలేఖ్య, ఎఫ్‌బీఓ అనుపమ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: అడవుల శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రభుత్వ వృక్షశాస్త్రం అధ్యాపకులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటారు.

కడెం: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షహనాజ్ పర్వీన్ అన్నారు. బుధవారం మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్‌లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం వద్ద మొక్కలు నాటారు. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీ, సుమలత, పుష్పలత తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలోని చెరువు గట్టుపై ఉపాధి కూలీలతో కలిసి ఎంపీడీవో రమేశ్ మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో అనిల్, ఏపీవో రవిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మానవాళి మనుగడకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంతోపాటు విఠోలిలో చెరువుల వద్ద మొక్కలు నాటారు. ఏపీవో శిరీష, గ్రామపంచాయతీ ఈవో అనూష, టీఏ యోగేశ్, సోని తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీవో ఎంఏ రహీం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని లింబా(కే) గ్రామంలో మొక్కలు నాటి నాటి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు పచ్చదనంతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ విశారద, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



లోకేశ్వరం జెడ్పీ పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఐసీడీఎస్ సీడీపీవో శ్రీమతి



భైంసారూరల్: ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీవో, సిబ్బంది



ఖానాపూర్‌లో చిన్నారులకు విత్తనబంతులు పంపిణీ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్

ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలి

లోకేశ్వరం: ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని ముధోల్ ఐసీడీఎస్ సీడీపీవో శ్రీమతి అన్నారు. బుధవారం మండలంలోని నగర్, గొడిసెరా, లోకేశ్వరం గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో సోలమాన్‌రాజ్, జేఎల్ వినోద్, శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, ఏపీవో జగన్నాథ్, ఈసీ అనిల్, టీఏ మంజుల, కార్యదర్శులు విజయ్‌సాయి, గంగాధర్, అంగన్‌వాడీ టీచర్లు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

తానూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో మోహన్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని బోరిగాం, బోల్సా, బెంబర గ్రామాల్లో మొక్కలు నాటి నీరు పోశారు. ఈజీఎస్ ఏపీవో గంగాధర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి ప్రతిజ్ఞ

భైంసారూరల్: అడవులను పెంచేందుకు మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రియాంక, ఎంపీటీసీ అశోక్, ఈజీఎస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

విత్తన బంతులు అందజేత

ఖానాపూర్: పట్టణంలోని శివాజీనగర్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు విత్తన బంతులు అందజేశారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్ విజయ మాట్లాడారు. కేంద్రానికి వచ్చే చిన్నారులు, వారి తల్లిదండ్రులకు తయారు చేసిన విత్తన బంతులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎక్బాల్‌పూర్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, టీచర్ చంద్రకళ మొక్కలు నాటారు.



తానూరు: బోల్సాలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



కడెం: నచ్చన్‌ఎల్లాపూర్‌లో చిన్నారుల ర్యాలీ



నర్సాపూర్(జి) వన నర్సరీలో మొక్కలు నాటుతున్న అటవీ అధికారులు



దస్తురాబాద్‌లో ఉపాధి కూలీలతో మొక్కలు నాటుతున్న అధికారులు

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

కుంటాల: వర్షాకాలంలో రోగాల బారిన పడకుండా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఎంఏ రహీం పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు విధులు–బాధ్యతలపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. నీటి ట్యాంకులను శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయాలని సూచించారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీవో గట్టుపల్లి నవీన్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిశీలన

ఖానాపూర్: సర్కారు పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందించే యూనిఫాం కుట్టే(తయారు చేసే) కేంద్రాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ చి న్నం సత్యం పరిశీలించారు. అనంతరం శ్రీరాంనగ ర్ కాలనీ రైతులు డ్రైయినేజీ నీరు పొలాల్లోకి రాకుండా చూడాలని విన్నవించడంతో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకముందు డబుల్‌బెడ్ రూం కాలనీ ప్రాంతంలో కౌన్సిలర్ ఫాజియాషబ్బీర్ పాషాతో కలిసి టవర్ ఏర్పాటుకు స్థలం పరిశీలించారు. వైస్ చైర్మన్ కావలి సంతోష్, నాయకులు నాయిని సంతోష్, కమిషనర్ మనోహర్, మెప్మా పీడీ సుభాష్ ఉన్నారు.

డ్రైయినేజీ సమస్య పరిష్కారం

ఖానాపూర్: పట్టణంలోని ఐదో వార్డు పరిధి పద్మావతినగర్ కాలనీలో నెలకొన్న డ్రైయినేజీ సమస్యను బుధవారం కౌన్సిలర్ పరిమి లత సురేశ్ ఆధ్వర్యంలో పరిష్కరించారు. వర్షాల సమయంలో డ్రైయినేజీ నీరు రోడ్డు పైకి వచ్చి ప్రజలకు ఇబ్బందిగా మారుతోందని కాలనీవాసులు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కౌన్సిలర్ సొంత డబ్బులతో ఎల్‌టీ మిషన్ ద్వారా డ్రైయినేజీ సమస్యను పరిష్కరించారు. వార్డు పరిధిలో సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని కౌన్సిలర్ తెలిపారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

లోకేశ్వరం: మండలకేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో గురువారం ఉదయం 10 గంటలకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు బాసర ఏడీఈ లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లోని వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే వారి విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ వేదికకు విద్యుత్ వినియోగదారుల సంఘం చైర్మన్ రామకృష్ణ, సభ్యులు కిషన్, రాజాగౌడ్ హాజరవుతారని పేర్కొన్నారు. వినియోగదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మిత్రుడి కుటుంబానికి అండ



ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న నడింపల్లె గ్రామానికి చెందిన చిప్ప సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి అతడి స్నేహితులు చేయూతనిచ్చారు. గ్రామంలోని పాఠశాలలో 2000–01లో ఏడో తరగతి వరకు చదువుకున్న మిత్రులు బుధవారం అతని తల్లి వెంకవ్వకు రూ.20వేల నగదు, 50 కిలోల బియ్యం, మూడు నెలలకు సరిపడా కిరాణ సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో కొక్కుల శేఖర్, దాసరి రాజేశ్వర్, సింగం వెంకటేశ్, రమణ, రాజేశ్వర్, సతీశ్, సత్యనారాయణ, ప్రశాంత్, పాల్గొన్నారు.

మురుగుకాల్వలు పరిశీలన



మేదరి కాలనీలో పనులు పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాస్

సాక్షి స్పందన

కుభీర్: మండల కేంద్రంలో లోపించిన పారిశుధ్యంపై ఈనెల5న సాక్షిలో పూడికతీతపై నిర్లక్ష్యమేల శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా పంచాయతీ అధికారి స్పందించారు. బుధవారం డీపీవో గ్రామానికి వచ్చి మురుగు కాల్వలను పరిశీలించారు. అస్తవ్యస్తంగా ఉండటంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మురుగుకాల్వలను శుభ్రం చేసి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట ఎంపీవో గోవర్ధన్, ఈవో విజయ్ ఉన్నారు.

బార్ కౌన్సిల్ చైర్మన్‌ను కలిసిన నిర్మల్ న్యాయవాదులు

నిర్మల్‌టౌన్: తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ సునీల్‌గౌడ్‌ను బుధవారం హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో నిర్మల్ న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రమణాగౌడ్, రాచకొండ వినోద్ కుమార్, సురేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాడె మోసిన ముధోల్ ఎమ్మెల్యే



పాడె మోస్తున్న రామారావ్ పటేల్

లోకేశ్వరం: మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు కొండపూరం రాజశేఖర్ తండ్రి మాజీ సర్పంచ్ భూమన్న బుధవారం అనారోగ్యంతో మరణించారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమన్న అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల్లో బీజేపీ నాయకులు నారాయణ్‌రెడ్డి, చిన్నారావు, శ్రీధర్, సుమన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిబిరం

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో 25 రోజులుగా నిర్వహించిన వేసవి డ్యాన్స్ శిబిరం బుధవారం ముగిసింది. మండలంలోని చింతల్‌చాందకు చెందిన కళాకారుడు వరప్రసాద్ వీపీఎస్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో పలు గ్రామాల చిన్నారులు డ్యాన్స్ నేర్చుకున్నారు. బుధవారం మండలకేంద్రంలోని రాధాకృష్ణ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజేశ్వర్, నృత్య దర్శకులు ధన్‌రాజ్ మాస్టర్, జీవన్, సతీశ్, నవీన్ తదితరులు వరప్రసాద్‌ను అభినందించారు. అనంతరం చిన్నారులకు మెమెంటోలు అందజేశారు.

గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటాం

- ముధోల్ ఎమ్మెల్యే పి.రామారావ్ పటేల్

భైంసాటౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్‌గా ఎంపీగా బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు ముధోల్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని ఎమ్మెల్యే పి.రామారావ్ పటేల్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్‌ఎస్ కాటన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల కంటే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఎక్కువ మెజార్టీ అందించారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ సత్తా చాటుతుందని అన్నారు. పార్టీకి అండగా నిలిచిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు బి గంగాధర్, రమేశ్, తదితరులున్నారు.–ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ భూమయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావ్ పటేల్

కార్యకర్తల కృషితోనే..

నిర్మల్‌టౌన్: కార్యకర్తల కృషివల్లే ఆదిలాబాద్ ఎంపీ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుందని ఆ పార్టీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడారు. తెలంగాణలో ఎనిమిది సీట్లు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ విలాస్, పట్టణాధ్యక్షుడు అరవింద్ తదితరులు ఉన్నారు.

నీట్‌లో మెరిసిన నిర్మల్ విద్యార్థులు



బి.అక్షయ



రాథోడ్ స్వాతి



సిద్ర శకీఫీన్

నిర్మల్‌రూరల్: మెడికల్ కాలేజీల్లో ప్రవేశం కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షలో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారు. జిల్లా కేంద్రంలోని ఈద్‌గాం కాలనీకి చెందిన బి.అక్షయ 720 మార్కులకు గాను 672 మార్కులు సాధించింది. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ కళాశాలలో చదివిన రాథోడ్ స్వాతి 480 మార్కులు, సిద్ర శకీఫీన్ 420 మార్కులు సాధించి అర్హత సాధించారు.

బీజేపీ నాయకుల సంబురాలు

భైంసాటౌన్: ఆదిలాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ గెలుపొందడంతో బుధవారం పట్టణంలోని ఎస్‌ఎస్ కాటన్‌లో ఆ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పి.రామారావు పటేల్‌ను కలిసి మిఠాయిలు తినిపించారు. భైంసా మండలం నుంచి తొమ్మిది వేల ఓట్ల మెజార్టీ వచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు.

ఖానాపూర్: దేశంలో బీజేపీ అభ్యర్థులు అధికంగా లోక్‌సభ సీట్లు సాధించడంతో ఆ పార్టీ ఎన్‌ఆర్‌ఐ నాయకులు మంగళవారం రాత్రి దుబాయ్‌లో సంబురాలు చేసుకున్నారు. మహేందర్‌రెడ్డి, వంశీగౌడ్, శరత్‌గౌడ్, దీపిక, నవనీత్, అశోక్, అజయ్, పవన్ సాయి, కృష్ణ, రవి, మల్లేశ్, అరుణ్ ఉన్నారు.

ఆత్మరక్షణకు కరాటే శిక్షణ



బాలికల ప్రదర్శన



ధ్రువీకరణ పత్రాలు అందుకున్న బాలికలతో అధికారులు

నిర్మల్: ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు, యువతులు ఆత్మరక్షణకు కరాటే శిక్షణ తీసుకోవాలని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. జిల్లాకేంద్రంలో ఝాన్సీలక్ష్మీబాయి కరాటే శిక్షణ సమితి ఆధ్వర్యంలో బాలికలకు నిర్వహించిన ఉచిత కరాటే శిక్షణ ముగిసింది. ముగింపు కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం స్థానిక ఆర్కే ఇన్‌లో ఏర్పాటు చేశారు. ఇందులో పలువురు మహిళాధికారులు, వైద్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యవక్తగా హాజరైన ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ కార్యవాహ రాజుల్‌వార్ దిగంబర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిని ఝాన్సీరాణిలా ఆత్మరక్షణ విద్యలనూ నేర్చుకోవాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థినులు తాము శిక్షణలో నేర్చుకున్న కరాటే విన్యాసాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ సిద్ధ పద్మ, బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తేజిందర్‌సింగ్ భాటియా, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా, నగర సంఘచాలక్‌లు నూకల విజయ్‌కుమార్, డాక్టర్ ప్రమోద్‌చంద్రారెడ్డి, శిక్షకురాలు మృణాళిని తదితరులు పాల్గొన్నారు.

బడి ఇలా.. చదివేదెలా..



శిథిలావస్థలో పాఠశాల

- శిథిలావస్థకు తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల
- ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

ఖానాపూర్: పట్టణంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. 70 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన అతి ప్రాచీన పాఠశాల కావడంతో ఏటా వర్షాకాలంలో తరగతి గదులు ఊరుస్తున్నాయి. ఐదో తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో ప్రస్తుతం నాలుగు గదులు, వరండాతోపాటు 50మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. పట్టణం నడిమధ్యలో ఉండడంతో పాటు ఇక్కడ చదువుకునేందుకు విద్యార్థులు సైతం వస్తుంటారు.

చిన్నపాటి వర్షం కురిసినా..

పాఠశాలకు సొంత భవనం మంజూరు కాకపోవడంతో ఈసారి కూడా శిథిల భవనంలోనే తరగతులు నిర్వహించనున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా గదులు ఊరుస్తూ విద్యార్థులకు ఇబ్బందిగా మారుతోంది. పాఠశాల చుట్టూ పారిశుధ్యం లోపించింది. పాఠశాల ఆవరణలోని పెంకుటిల్లు గదులు ఆర్‌సీసీ స్లాబ్ సైతం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థుల చదువులకు ఇబ్బంది కల్గుతుంది.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కింద రూ.1.95 లక్షలు..

ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఈ ప్రాచీన పాఠశాలలో తాగునీటి సౌకర్యానికి రూ.లక్ష, రెండు మరుగుదొడ్ల మరమ్మతులకు రూ.70వేలు, విద్యుత్ సౌకర్యం కోసం రూ.25 వేలు మొత్తం రూ.1.95లక్షలు కేటాయించారు. కానీ పాఠశాలకు నూతన భవనం నిర్మించేందుకు ఎలాంటి నిధులు కేటాయించలేదు.

అధికారులు స్పందించాలి..

ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం తొలగించి దాని స్థానంలో కొత్తది నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. అప్పటి వరకు తాత్కాలికంగా మరో భవనంలో చదువు చెప్పాలని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

అనాథ పిల్లలకు చేయూత

కుంటాల: మండల కేంద్రానికి చెందిన సాంగి శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన ఇద్దరి కూతుర్లు(దివ్యాంగులు) అనాథలయ్యారు. బుధవారం ఐసీడీఎస్, బాలల సంరక్షణ సమితి అధికారులు గ్రామానికి వచ్చి పిల్లల వివరాలను సేకరించారు. తక్షణసాయం కింద నిత్యావసర సరుకులను గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఎంపీపీ ఆప్క గజ్జారాంయాదవ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీవిశారద, బాలల సంరక్షణ అధికారి శ్రీనివాస్, చిల్డ్రన్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ గంగాధర్, అంగన్‌వాడీ టీచర్ గుణసుందరి, మమత, గ్రామపెద్దలు తదితరులు ఉన్నారు.

నేడు ఎమ్మెల్యేతో ఫోన్‌ఇన్



ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్‌రూరల్: ఖానాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై ప్రజలు నేరుగా తనతో మాట్లాడేందుకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఫోన్‌ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 7:30 నుంచి 8:30 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని.. 87901 57229 నెంబర్‌లో సంప్రదించి తమ సమస్యలు తెలపాలని ఎమ్మెల్యే కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పాఠశాలలో ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

కుంటాల: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1998–99లో పదో తరగతి చదివిన విద్యార్థులు బుధవారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 26 ఏళ్ల తర్వాత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొని సంతోషంగా గడిపారు. ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కష్టసుఖాల్లో ఒకరికొకరం తోడుగా ఉంటామని నిశ్చయించుకున్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పనులు పరిశీలన

నర్సాపూర్(జి): మండలంలోని చాక్‌పల్లి ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను బుధవారం ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు పర్యావరణ దినోత్సవంపై అవగాహన కల్పించారు.

బీడీ కార్మికుల సంబరాలు



మిఠాయి తినిపిస్తున్న కార్మికులు

కుభీర్: మండలంలోని చాతా గ్రామంలో బీడీ కంపెనీ కార్యాలయం వద్ద బీడీ కార్మికులు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఐఎఫ్‌టీయూ కృషి ఫలితంగానే యాజమాన్యం బీడీ పరిశ్రమలో పని చేసే ప్యాకర్లు, బట్టి పెట్టేవారు, ఇతర పనులు చేసే వారి జీతాలు పెంచిందని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాజన్న అన్నారు. ఈ సందర్భంగా కార్మికులు రాజన్నను సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మణ్, భోజన్న, శేఖర్, శంకర్ తదితరులు ఉన్నారు.